# సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

- బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి
- రూ. 25 కోట్లతో జోడేఘట్‌ను పర్యాటక కేంద్రంగా ఏర్పాటు
- డయగ్నోస్టిక్ సెంటర్ ఏర్పాటు
- జిల్లా కేంద్రంలో 350 పడకల దవాఖాన ఏర్పాటు
- బీటీ, సీసీ, డ్రైనేజీల నిర్మాణం
- అభివృద్ధిలో దూసుకుపోతున్న నియోజకవర్గం



జిల్లా కేంద్రంలో నిర్మించిన పోలీస్ భవనం

ఆసిఫాబాద్, నవంబర్29 : అమరువీరుల త్యాగాలతో ఏర్పాడ్డ రాష్ట్రంలో ప్రజలకు సంక్షే మం,అభివృద్ధి అందించడమే ప్రథమ లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతున్నది. నియోజకవర్గంలో పది సంవత్సరాల్లో గణనీయమైన అభివృద్ధి జరిగింది. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలందరికీ నేరుగా చేరాయి. ప్రతి పథకం ద్వారా ఎంపికైన లబ్ధిదారుడికి ఫలాలను బ్యాంకు అంకౌట్స్‌లో జమచేయడంతో లబ్ధిదారులు ఎంతో సంతోషంగా ఉన్నారు. కొట్ల రూపాలయతో అభివృద్ధి కార్యక్రమలు చేపట్టారు. ప్రజాసంక్షేమం కోసం ఎంతో కృషి చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం వెంటే మేము ఉంటామని ప్రజలు చెబుతున్నారు.

**● ప్రజల చెంతకు పాలన..**

సీఎం కేసీఆర్ పరిపాలన పరంగా ప్రజలకు ఇబ్బందులు ఉండవద్దని జిల్లాలను ఏర్పాటు చేయడంతో పాటు క్షేత్ర స్థాయిలో పల్లెలు అభివృద్ధి చెందాలంటే చిన్న పంచాయతీలు అవసరమనే ఉద్యేంతో గూడెలను,తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. రాష్ట్రం ఏర్పాటు తర్వాత ఎన్నికల పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీలే కాకుండా పాలనా పరంగా సీఎం కేసీఆర్ జిల్లాలో పర్యటించి ఇక్కడి అవసరాలను గుర్తించి నిధులను కేటాయించడంతో నియోజకవర్గం అభివృద్ధిలో వేగం పుంజుకుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆనాటి ముఖ్యమంత్రులు కేవలం రాజకీయ ఉద్ధేశ్యంతోనే పర్యటనలు కొనసాగించారు. ఇక్కడికి వచ్చి ఇచ్చిన హామీలను కూడా విస్మరించారు. 50 ఏండ్లకు పైగా పాలన సాగిన గిరిజన గ్రామాల్లో రోడ్డు సౌకర్యం లేక ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాష్ట్ర అవిర్భావం అనంతరం బీఆర్ఎస్‌కు ప్రజలు పట్ట కట్టడంతో ఈ ప్రాంతంలో ప్రజలకు సంక్షేమ పథకలు ఇంటిముంగిట్లోకి చేరాయి. అంతే కాకుండా ఎక్కడెక్కడ అభివృద్ధి అవసరం ఉందో ఆ ప్రాంతంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పీచైర్‌పర్సన్ కోవలక్ష్మి ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమలు చేపట్టారు.

**● జిల్లా ఏర్పాటుతో ప్రత్యేక గుర్తింపు..**

జల్ జంగల్ జమీన్ కోసం పోరాటం చేసిన పురిటిగడ్డను జిల్లాగా ఏర్పాటు చేసిన పోరాట యోధుడు,అవర వీరుడు కుమ్రంభీం పేరుతో పెట్టడంతో ఇక్కడి ప్రాంత ప్రజలపై సీఎం కేసీఆర్‌కు ఉన్న ప్రేమను చూపించారు. జిల్లా ఏర్పాటు చేయడంతో పాటు సమీకృత కలెక్టరేట్ భవనం,ఎస్పీ కార్యాలయను నిర్మించి ప్రజల అస్థిత్వన్ని కాపాడారు.దూర ప్రాంతల ప్రజలకు కలెక్టర్ ,ఎస్పీ స్థాయి అధికారులను దగ్గరకు తీసుకువచ్చారు. ఇంతే కాకుండా విద్య పరంగా చెప్పలేనంత అభివృద్ధి జరిగింది.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ గురుకులను ఏర్పాటు చేసి బడుగు బలహిన వర్గాలలో విద్యచైతన్యన్ని నింపుతున్నారు.ఇంతే కాకుండా జిల్లా కేంద్రంలో 350 పడుకల ఆసుపత్రిని ఏర్పాటు చేసి ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రారంభించడం వైద్యరంగంలో ప్రజలు ఉహించని మార్పులు చోటు చేసుకుంటున్నాయి.కిడ్నీ వ్యాధి గ్రస్థులకు డయల్‌సిస్ కేంద్రం ఏర్పాటు చేయడంతో దాదాపుగా ప్రతి రోజు 30 మంది రోగులకు వైద్య సేవ లు అందిస్తున్నారు.ఆరోగ్య సమస్యలున్న రోగులకు రక్త పరీక్షలు చేయించుకోవాలంటే డబ్బుతో కూడిన పని పేద ప్రజల కోసం వందకు పైగా రక్త పరీక్షలు చేయించుకునేందుకు డయగ్నోస్టిక్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు.జోడేఘట్‌ను పర్యటక కేంద్రంగా రూ|| 25 కోట్లతో ఏర్పాటు చేశారు.

**● సంక్షేమం దిశగా..**

ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ప్రవేశ పెట్టిన పథకాలతో ప్రజలు ఎంతో ఆనందగా ఉన్నారు. ఆసరా పెన్షన్ల ద్వారా వృద్ధాప్య, వితంతవు, దివ్యాంగుల, గీత కార్మికులు,ఒంటరి మహిళలకు ప్రతినెల పెన్షన్ అందిస్తూ వారి జీవనానికి పునాది వేశారు. కల్యాణ లక్ష్మి , షాదీ ముభారక్ పథకం ద్వారా పేదింటి ఆడ బిడ్డల పెండ్లి కి రూ.101116 అందజేస్తున్నారు. రైతు బంధు పథకం కింద ప్రతి ఏడాది ఎకరానికి పంట పెట్టుబడి కోసం రైతుకు రూ.10 వేలు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో రెండు విడుతలుగా వేస్తున్నారు. గొల్ల,కుర్మలకు గొర్రెల పంపిణీ చేసి జీవనోపాధి కల్పిస్తున్నారు. మత్స్యకారులకు ఉచితంగా చేపలను పంపిణీ చేసి బతుకు భరోస కల్పిస్తున్నారు. మైనార్టీలకు,బీసీలకు ఆర్ధికసాయం అందజేసి ఉపాధి కల్పిస్తున్నారు. దళితులను అర్ధికంగా అభివృద్ధి పరిచేందుకు ప్రణాళిక ప్రకారం ఒక్కో వ్యక్తి రూ.10 లక్షల సహాయం చేస్తున్నారు.ఆరోగ్య శ్రీ పథకం ద్వారా వైద్యం అందిస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ విధులు నిర్వహిస్తున్న ఆశవర్కర్లకు వేతనాలు పెంచి వారి గౌరవాన్ని పెంచారు. అటవీ భూ మిలో సాగుచేసుకుంటు పట్టాలు అందజేసిన భూములపై హక్కు కల్పించారు. అభివృద్ధిలోనూ మిషన్‌కాకతీయ ద్వారా 176 చెరువులకు పునర్‌జీవం పో శారు. అంగన్‌వాడీ భవనాలు నిర్మించారు. బీటీ రోడ్లు, సీసీ డ్రైనేజీల నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తున్నారు.

**అభివృద్ధే ఎజెండా..**



నియోజకవర్గ అభివృద్ధే ఎజెండాగా ముందుకెళ్తున్నాం. పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందింది. సీఎం కేసీఆర్ దశదిశ ఉన్న వ్యక్తి కావడం ఆయన అధ్యక్షతన గిరిజన ప్రాం తంలో అభివృద్ధి చేస్తున్నారు. కేసీఆర్‌తో కలిసి ప్రభు త్వ పరంగా ప్రజలకు సేవలు అందించడం మరిచిపోలేని అనుభూతి. మాప్రాంత ప్రజలు ఎంతో మం చి వారు.సమస్యలను పరిష్కరించేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తున్నాం. నేనుఎమ్మెల్యేగా గెలిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నాశయాశక్తుల కృషి చేస్తాను.

**- కోవలక్ష్మి, జడ్పీ చైర్‌పర్సన్**




సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ సురేశ్ కుమార్

## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలి

**● పోలీస్ సిబ్బందికి ఎస్పీ సురేశ్ కుమార్ అవగాహన**

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 29: ప్రశాంత ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలని ఎస్పీ కే సురేశ్ కుమార్ అన్నారు. గురువారం జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు నేపథ్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కళాశాలలో ఎన్నికలు విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా శాంతియుతంగా నిర్వహించుటకు ప్రతి ఒక్క పోలీస్ అధికారి, సిబ్బంది కృషి చేయాలన్నారు. విధి నిర్వహణలో ఉన్న ఎన్నికలు సిబ్బందికి, పారా మిలిటరీ సిబ్బంది సమన్వయంతో జిల్లా పోలీస్ సిబ్బంది పనిచేయాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అన్ని సౌకర్యాలు ఉండేలా సంబంధిత అధికారులతో మాట్లాడి సరిచూసుకోవాలని, ఓటర్లు క్యూలైన్లు పాటించే విధంగా, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. చెక్ పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహించే వారు, ప్రధానంగా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు గల గ్రామాల్లో ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టే వారిపై నిఘా పెట్టాలని శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని, ఎవరైనా ఎన్నికలు ఉల్లంఘనకు పాల్పడినట్లయితే తక్షణమే సంబంధిత పై అధికారులకు తెలపాలన్నారు. ఓటర్లకు భరోసా కలిగించే విధంగా ఎన్నికలు విధులు పారదర్శకంగా నిర్వహించాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ డీఎస్పీ వెంకటరమణ, సీఐలు, ఎసైలు తదితరులు ఉన్నారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం



కెరమెరిలో ఏర్పాటు చేసిన పోలీంగ్ కేంద్రం

కెరమెరి, నవంబర్ 29 : అసెంబ్లీ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లతో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. మండలంలో మహిళలు 11,477, పురుషులు 18,845, ట్రాన్స్‌జెండర్స్ ఒక్కరు మొత్తం 23,323 మందికి గాను 29 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒకొక్క పోలింగ్ కేంద్రానికి నలుగురు అధికారులు, ఇద్దరు పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత మధ్య ఓటింగ్ ప్రశాంతంగా జరిగేలా ప్రభుత్వ యంత్రాంగం చర్యలు చేపట్టింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4గంటల లోపు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించనున్నారు.

**● రెబ్బెనలో..**

రెబ్బెన, నవంబర్ 29 : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మండలంలో మొత్తం 37 పోలింగ్ కేంద్రాలు ఉండగా 28512 వేల ఓట్లలో స్త్రీలు 13,963 వేలు, పురుషులు 14,549 వేల ఓట్లు ఉన్నాయి. మండలంలో 5 రూట్లలో 5 గురు సెక్టర్ అధికారులు, 5 గురు రూట్ అధికారులతో పాటు 37 మంది ప్రీసైడింగ్ అధికా రులు, 37 మంది అసిస్టెంట్ ప్రీసైడింగ్ అధికారులు, 74 మంది ఇతర పోలింగ్ అధికారులు విధులు నిర్వహించనున్నారు. ఎన్నికలు సజావుగా కొనసాగేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టెంట్లు, వృద్ధులు, వికలాంగుల కోసం వీల్‌చైర్స్ సిద్ధంగా ఉంచారు. తాగునీటి వసతితో పాటు మరుగుదొడ్ల సౌకర్యాలుకల్పించారు.

**● జైనూర్‌లో...**

జైనూర్, నవంబర్ 29: మండలంలో గురువారం జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు తహసీల్దార్ డి.తిరుపతి, ఎంపీడీవో ప్రభుదయ తెలిపారు. మండలంలో 32 పోలింగ్ కేంద్రాలు ఏర్పాట్లు చేశామని, ఈ పోలింగ్ కేంద్రాల ద్వారా మండలంలో 23 వేల ఎనిమిది వందల తొంబై మూడు మంది ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారని వారు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వాహకులు సిబ్బందిని నియమించామని పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ బందోబస్తుతో పాటు ఫ్లయింగ్ స్కాడ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా నాయకులు, ఓటర్లు, ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

## వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

తిర్యాణి,నవంబర్ 29 : కాలానుగుణంగా సక్రమించే వ్యాధుల వ్యాప్తిపై అప్రమత్తంగా ఉండాలని వైద్య, ఆరోగ్యశాఖ సబ్‌యూనిట్ అధికారి నైతం శ్రీనివాస్, వైద్యులు వెంకటేశ్ కోరారు. మండలంలోని సుంగాపూర్ శాట్‌లైట్ సెంటర్ ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థి మలేరియా వ్యాధికి గురి కావడంతో గిన్నేధరి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఐఆర్ఎస్ ఫోకల్‌స్ప్రే,గ్రామ పరిసరాల్లో ఆంటీలార్వా స్ప్రే చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పాఠశాల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అం దజేసినట్లు వారు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో హెచ్‌వో రమేశ్, హెల్త్‌అసిస్టెంట్ భగవాన్ దాస్, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో నిత్యాన్నదానం ప్రారంభం



అన్నదానంలో పాల్గొన్న అయప్ప స్వాములు, భక్తులు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్29: జిల్లా కేంద్రంలోని పెద్దవాగు ఒడ్డున గల అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్యాన్నదాన కార్యక్రమం బుధవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ నిత్యాన్నదాన కార్యక్రమం జనవరి 14 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికే పలువురు దాతలు నిత్యాన దానానికి ముందు కు వచ్చారని, ఆసక్తి ఉన్న భక్తులు దీనిని వినియోగించుకోవాలని కోరారు. అయ్యప్ప స్వాములు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు వేణుగోపాల్, కోశాధికారి చంద్రమోహన్, సభ్యులు మోహన్, బట్టుపల్లి సంతోశ్, సతీశ్, చిట్టిమల్ల సంతోశ్, బాలరాము, దూడల అశోక్, మడావి శ్రీనివాస్, మహేశ్, శ్యాంసుందర్, స్వాములు పాల్గొన్నారు.